ఘనంగా ముఖ్దూం మొహిద్దిన్ జయంతి



2

www.ninadam.co.in

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

సోమవారం 05 ఫిబ్రవరి 2024

తెలంగాణ ప్రాంతీయం

పేజీలు : 08





### మానసిక వికలాంగురాలి ఆస్తి కాజేయడానికి

## పథకం పన్నిన మేనల్లుడు

- స్థానికులు రావడంతో పరారైన మేనల్లుడు డాక్టర్ ప్రత్యుష్
- తన ఆస్తులు అప్పగించి, ప్రత్యుష్ నుండి కాపాడాలని బాధితుడు పోలీసులకు ఫిర్యాదు

**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 4 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నాయి బ్రాహ్మణ కులానికి చెందిన పంబి బాబూలాల్ షాపూర్ నగర్ సంజయ్ గాంధీ నగర్ లో అసలు భార్యతో కలిసి నివాసం ఉంటున్నాడు. బాబూలాల్ భార్య ఎన్ పి స్వరూప మానసిక వికలాంగురాలు. ఆమె తండ్రి లేట్ నేలకంఠి పురుషోత్తం తన కూతురైన స్వరూప పేరు మీద 250 గజాల స్థలము, 10 తులాల బంగారాన్ని ఇచ్చాడు. వాటికి సంబంధించిన పత్రాలను బాబూలాల్ దంపతులు తన పెద్ద కొడుకు ఎన్ పి దయానంద్ వద్ద పెట్టాడు. ఈ క్రమంలో స్వరూప పేరు మీద ఉన్న ఆస్తి డాక్యుమెంట్లను 30 సంవత్సరాల నుండి కాపాడుతున్న తన భర్త పంబీ బాబులాల్ కు ఇవ్వకుండా ఆస్తి కాజేయాలని పథకం పన్నిన వారి పెద్ద కుమారుడు ఎన్ పీ దయానంద్ తన కొడుకు డా. ప్రత్యూష్ ను ఎన్ పీ స్వరూప ఆస్తికి గార్డియన్ గా నియమించి అతనికి డాక్యుమెంట్లను అప్పగించాడు. గార్డియన్గా ఉన్న డాక్టర్ జ్యూస్ స్వరూప ఆస్తిని అమ్మకుండా అడ్డుపడుతున్నాడు. మానసిక వికలాంగురాలైన స్వరూప సరైన వైద్యం ,భోజన వసతి, నివసించుటకు ఇల్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతుంది. ఇదిలా ఉండగా ప్రత్యూష్ మరో వ్యక్తితో కలిసి స్వరూప నివసిస్తున్న అద్దె ఇంటికి వెళ్లి ఆస్తి అడిగితే చంపుతానని బెదిరించాడు. విషయములు గమనించి స్థానికులు వచ్చి ఎందుకు బెదిరిస్తున్నారని ప్రశ్నించడంతో ప్రత్యూష అక్కడ నుండి పారిపోయాడు. ఈ మేరకు బాధితుడు పంబి బాబూలాల్ 100 కు డయల్ చేసి పోలీసులకు సమాచారం ఇచ్చాడు. తమకు జరిగిన అన్యాయం ముఖ్యమంత్రి, హెూం మంత్రి, డిజిపి స్పందించి ప్రత్యేక చొరవ తీసుకొని తన భార్య స్వరూప పేరు మీద ఉన్న ఆస్తిని తమకు అప్పగించాలని తమకు న్యాయం చేయాలని కోరారు. డా. ప్రత్యూష్ నుంచి తమకు ప్రాణ హాని ఉందని రక్షణ కల్పించమని కోరారు.

### గ్రామపంచాయతీ కార్మికులను

## పర్మినెంట్ చేయాలి

- కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలి
- ఫిబ్రవరి 16న దేశవ్యాప్త కార్మిక సమ్మె, సంతకాల సేకరణ
- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ప్రవీణ్ కుమార్



**సదాశివపేట ఫిబ్రవరి 4 (నినాదం న్యూస్):** పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26 వేల రూపాయల చెల్లించాలని గ్రామపంచాయతీ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, కేంద్ర ప్రభుత్వ మూలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు నశించాలని ఈ నెల 16వ తారీఖు న దేశవ్యాప్త కార్మికుల సమ్మె జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్ కార్మికులకు పిలుపునిచ్చారు. ఈరోజు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గ్రామ పంచాయతీ కార్మికుల జనరల్ బాడీ సమావేశం నిర్వహించి , కార్మికుల దగ్గర నుంచి సంతకాలు సేకరించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి సంతకాలతో కూడిన వినతిపత్రం ఇవ్వడం జరుగుతుంది. గ్రామ పంచాయతీ కార్మికులు అనేక సంవత్సరాల నుంచి పనిచేస్తున్న చాలీచాలని వేతనాలతో వెట్టిచాకిరి చేస్తున్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు అయిన కార్మికుల గురించి పట్టించుకోవడం లేదన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను మొత్తం ప్రైవేటు వారికి అప్పచెబుతుంది అన్నారు. కార్మిక చట్టాలను మొత్తం మార్చేసింది, కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల పై ఫిబ్రవరి 16వ తారీఖు నాడు జరిగే దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్ జయప్రదం చేయాలని ఆయన కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా కార్యదర్శి దశరథ్ యూనియన్ నాయకులు శేఖర్ సంజీవులు, నగేష్ కుమార్ మహిపాల్ అశోక్ ,రామచందర్, మాణిక్యం యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మల్లికార్జున స్వామి కళ్యాణ మహెూత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**మల్కాజిగిరి, ఫిబ్రవరి 4 (నినాదం న్యూస్)** గౌతమ్ నగర్ డివిజన్ మల్లికార్జున్ నగర్ లోని మల్లన్న దేవాలయంలో ఆదివారం నిర్వహించిన మల్లికార్జున స్వామి కళ్యాణ మహెూత్సవానికి ముఖ్యఅతిధిగా ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్, సీనియర్ నాయకులురాము యాదవ్,నాయకులు,ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.





## నేడు పట్టణంలో 144 సెక్షన్

### •సీఐ టి.కరుణాకర్..



**ఇల్లందు,ఫిబ్రవరి4(నినాదం న్యూస్):** ఇల్లందు మున్సిపాలిటీలో నేడు జరగనున్న అవిశ్వాస బలపరీక్ష నేపథ్యంలో సోమవారం పట్టణంలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని ఇల్లందు సీఐ టి.కరుణాకర్ ఓ ప్రకటనలో తెలిపారు.పట్టణంలో 144సెక్షన్ అమలులో ఉన్నందున ఎటువంటి ర్యాలీలు,ధర్నాలు నిర్వహించకుడదని,ప్రజలు గుంపులు గుంపులుగా సంచరించవద్దని సూచించారు.రాజకీయ పార్టీల నేతలు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవద్దని కోరారు.ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.మున్సిపాలిటీలో అవిశ్వాసం సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణ కోసం డి ఎస్ పి రమణమూర్తి ఆధ్వర్యంలో ముగ్గురు సిఐలు,తొమ్మిదిమంది ఎస్ఐ లు,150 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన వెల్లడించారు.

## శ్రామిక నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక



**మల్కాజిగిరి, ఫిబ్రవరి 4(నినాదం న్యూస్):** మౌలాలి డివిజన్ శ్రామిక నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ఆదివారం నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. అధ్యక్షులుగా మహమ్మద్ గౌస్, ఉపాధ్యక్షులుగా వి హేమంత్ కుమార్, మొహమ్మద్ ఇస్మాయిల్ , ప్రధాన కార్యదర్శిగా అబ్దుల్ హమీద్, కోశాధికారిగా కొంతం శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీగా అబ్దుల్ రెహమాన్, శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా సయ్యద్ అబ్దుల్లా, మహిళా ప్రతినిధిగా సిహెచ్ లీలావతి, సలహాదారులుగా కొండయ్య, నరసయ్య, ఎం శ్రీనివాస్, బివిఎస్ శాస్త్రీ లు నియమితులయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ కాలనీ అభివృద్ధికి మరియు మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని తెలిపారు.

## ఉర్స్-ఈ-షరీఫ్ ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి





**మల్కాజిగిరి, ఫిబ్రవరి 4(నినాదం న్యూస్) :** నేరేడ్ మేట్ డివిజన్ యాప్రాల్ లోని యాదే ఫాజిల్ దుర్గా హజ్రత్, ఉర్స్- ఈ- షరీఫ్ ఉత్సవాలకు ఆదివారం ముఖ్యఅతిథిగా మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యువ నాయకులు డాక్టర్ భద్రా రెడ్డి, కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్, బిఆర్ఎస్ మల్కాజిగిరి సర్కిల్ ఉపాధ్యక్షులు ఉపేందర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, సుశాంత్ రెడ్డి, అరుణ్, సురేష్, శ్రీహరి, దర్గా కమిటీ సభ్యులు, దర్గా పెద్దలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముఖ్దూం మొహిద్దిన్ జయంతి



**కాప్రా, ఫిబ్రవరి 4(నినాదం న్యూస్):** తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట యోధులు కవి రచయిత ముఖ్దూం మొహిద్దిన్ జయంతి సందర్భంగా ఆదివారం కమలానగర్ లోని ఎన్ వి భాస్కరరావు భవన్ ప్రాంగణంలో ఆయన చిత్ర పటానికి నివాళి కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గౌడుగు యాదగిరిరావు అధ్యక్ష వహించారు. ప్రారంభ సూచికగా ప్రముఖ నాటక కళాకారుడు రచయిత బొమ్మగాని సోమయ్య, సింగరేణి కాలరీస్ విశ్రాంత ఆఫీసర్ రాజమల్లు లు పాల్గొని ముఖ్దూం మొహిద్దిన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు శ్రీమన్నారాయణ మాట్లాడుతూ ముఖ్దూం మొహిద్దిన్ హైదరాబాదులో జన్మించి సిటీ కాలేజీలో విద్యాభ్యాసం చేశారన్నారని, హైదరాబాద్ సంస్థానంలో నిజాం సర్కారు దౌర్జన్యాలు దుర్మార్గాలకు వ్యతిరేకంగా పోరాటాన్ని ఎక్కుపెట్టారని, హైదరాబాద్ నగరంలో కామ్రేడ్స్ అసోసియేషన్ ఏర్పాటు చేసి నిజాం సర్కార్ కు వ్యతిరేకంగా తిరుగుబాటు చేశారన్నారు. ఆ తర్వాత కాలంలో ఆంధ్ర మహాసభ లాంటి సంస్థలతో మమేకమై తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఆయన పాల్గొన్నారు. ఆయన ఉర్దూలో అనేక రచనలు చేశారు. అనేక అభ్యుదయ రచనలతో ఆనాటి పోరాటానికి ఎంతో స్ఫూర్తినిచ్చారని అన్నారు. నిజాం సర్కార్ కు వ్యతిరేకంగా పోరాటంలోనూ ఆ తర్వాత కాలంలో బడుగు బలహీన వర్గాలకు జరుగుతున్న అన్యాయాలకు వ్యతిరేకంగా గట్టిగా నిలబడి పోరాడానన్నారు. ఆయన ఇచ్చిన స్ఫూర్తి నేటి పరిస్థితుల్లో కూడా కలిసికట్టుగా పోరాడి మతోన్మాదాలకు వ్యతిరేకంగా గట్టిగా నిలబడి నేటి పరిస్థితుల్లో అందరికీ సమాన అవకాశాలు కల్పిస్తున్న రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బొమ్మగాని రుక్మయ్య,సతీష్, గౌసియా, కేకే ప్రసాద్ బాబు, లక్ష్మయ్య, శ్రీనివాస్, పి.బి చారి ఎం వి ఎస్ సాయిరాం, బి సుందర్, పి కాంతారావు, బి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# పాముకాటు బాధితురాలికి ఆర్థిక సహాయం




**రామగిరి ఫిబ్రవరి 04 (నినాదం న్యూస్)**

ప్రపంచ క్యాన్సర్ దినోత్సవంగా సందర్భంగా లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ మెల్మూరి శ్రీనివాస్ అధ్వర్యంలో ఎర్పాటు చేసిన కార్యక్రమంలో లైన్స్ క్లబ్ డైరెక్టర్స్ ,ప్రకృతి వైద్య నిపుణురాలు డా. శరణ్య యాదవ్ మాట్లాడుతూ ప్రతి 10 మంది భారతీయులలో ఒకరు తమ జీవితకాలంలో క్యాన్సర్ బారిన పడతారని మరియు 15 మందిలో ఒకరు మరణిస్తారని నివేదికల ద్వారా తెలుస్తుంది. కావున క్యాన్సర్ గురించి అవగాహన పెంచడం, నివారణ, సరైన సమయంలో గుర్తించడం, చికిత్స విధానాన్ని ప్రోత్సహించేందుకు ప్రతి ఏడాది ఫిబ్రవరి 4వ తేదీన క్యాన్సర్ డే జరుపుకుంటాం. ఎందుకంటే క్యాన్సర్ రోగం కంటే ఆ రోగం కల్పించే భయమే మనిషిని విపరీతంగా కృంగదీస్తుంటుంది. చక్కని ఆరోగ్య సూత్రాల్ని పాటిస్తూ,మెరుగైన జీవనశైలి అలవర్చుకుంటే.ఏ భయమూ ఉండదు అని తెలిపారు. అనంతరం కల్వచర్ల గ్రామంలో ఇటీవల కూలీ పని చేస్తూ జీవనం సాగిస్తున్న సులిగే లక్ష్మి పొలంలో పని చేస్తున్న సమయంలో పాము కటుకు గురి అవడం కాలు మొత్తం ఇన్ఫెక్షన్ అవడం వల్ల మేజర్ ఆపరేషన్ జరిగింది దీనికి 5లక్షల వరకు ఖర్చు అయింది. భర్త చనిపోయాక కూలి పని చేస్తూ తన ఇద్దరి ఆడ పిల్లల వివాహం చేసి దినసరి కూలీగా పని చేసుకొంటూ జీవనం సాగిస్తున్న సమయంలో ఇలా జరగడంతో ఏ పని చేసుకోలేక ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారని తెలుసుకొన్న మాజీ జెడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి లైన్స్ క్లబ్ దృష్టికి తీసుకు వెళ్ళగానే వారు వెంటనే స్పందించి బెల్లం శ్రీనివాస్ -1000, కుమార్ -2000,వెంకటేష్-1500, రవి కుమార్ -1500 ,బూర్ల సంజీవ్ 500 అందించడం జరిగింది. ఇంకా ఎవరైనా సహాయం చేయాలనుకునేవారు సులిగే లక్ష్మీ-9704613400 ఫోన్ పే ద్వారా సహాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ సింగరేణి లైజర్ ఆఫీసర్ గడ్డం గడ్డం శ్రావణ్ కుమార్,లైన్స్ క్లబ్ డైరెక్టర్స్ ,సివిల్ డిపార్ట్మెంట్ సూపర్వైజర్ బెల్లం శ్రీనివాస్, మేకల మారుతి, కళాధర్ రెడ్డి,తీగల శ్రీధర్, దొంతుల సురేష్ పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత



**చౌటుప్పల్ ఫిబ్రవరి 4 (నినాదం న్యూస్):** నారాయణపురం మండలం సర్వేల్ గ్రామపంచాయతీ పరిధిలో ఇటీవలే అనారోగ్యంతో బాధపడుతు స్వర్గస్తులైన వీరమల్ల సత్తయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు నలపరాజు స్వామి 10,000 పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు అలాగే బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు వేణుముల శంకర్ రెడ్డి 50కేజీ బియం సహాయం చేశారు. పలువురు మాట్లాడుతూ ప్రతి ఒక్క కార్యకర్తకు ఏ అపద వచ్చిన పార్టీ అన్ని ఎల్లవేళలా అందుబాటులో ఉంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు వీరమల్ల జంగయ్య గౌడ్, శ్రీ రామలింగేశ్వర స్వామి మాజీ చైర్మన్ వెనుముల జగన్ రెడ్డి, వైస్ చైర్మన్ వరికుప్పల శ్రీను, టిఆర్ఎస్వి మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడు నలపరాజు రమేష్, టిఆర్ఎస్ జిల్లా నాయకులు నరసింహ, దొంతుల దేవేందర్, కట్టెల మల్లేష్, రుద్రాక్ష యాదయ్య, ఊడుగు పెంటయ్య, వెంకటేష్, ఈసం రామకృష్ణ, శ్రీకాంత్, మహేష్, నరేందర్, నలపరాజు వినయ్, చందు, బోయ కార్తీక్, కట్టెల శ్రీకాంత్, కొలన్ ధనరాజ్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గోవులను రక్షించడమే మన హిందూ మత ధర్మం....



**సుల్తానాబాద్, ఫిబ్రవరి 04 (నినాదం న్యూస్):** గోవులను రక్షించుకోవడం మన హిందూ మత ధర్మమని మాజీ సర్పంచ్ డాక్టర్ అయిల రమేష్ పిలుపునిచ్చారు.ఈ మేరకు ఆదివారం మండల కేంద్రంలోని గోశాలను సందర్శించారు.ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ గోసేవనే మాధవ సే వ అని,గోవులను రక్షించడమే మన హిందూ మ త ధర్మం అని,ప్రతి ఒక్కరు నిత్యం దుబారా ఖ ర్చులు తగ్గించి గోశాలలో ఉన్న గోవుల ఆహారా నికి దాన అందించాలని సూచిం చారు. ఈ కా ర్యక్రమంలో మంద శ్రీనివాస్ గౌడ్,మంథని రమే ష్,పల్ల శ్రీనివాస్,చొప్పరి సుమన్,కొలిపాక రవీం దర్, విజయ్ కుమార్, ఎల్లయ్య,వెంకటేష్ తది తరులు పాల్గొన్నారు.

# చిరు వ్యాపారులను ప్రోత్సహించి ఆర్థికంగా చేయూతనిద్దాం

**జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు**



**ఆసిఫాబాద్ జిల్లా, ఫిబ్రవరి 4 (నినాదం న్యూస్) :** చిరు వ్యాపారుల వద్ద కొనుగోలు చేసి ప్రోత్సహించడం ద్వారా ఆర్థికంగా చేయూతనిద్దామని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని కోట్నాక భీమ్ రావు పిల్లల ఉద్యానవనంలో ప్రతి ఆదివారం పార్కును సందర్శించే వారికి అల్పాహారం, తినుబండారాల విక్రయ కేంద్రాన్ని సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ-ఉట్నూరు ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్త, జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి, ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు కోవ లక్ష్మి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఆదివారం పిల్లల ఉద్యానవనమునకు కుటుంబ సభ్యులతో సందర్శనకు వచ్చేవారు బయట నుండి తినుబండారాలు కొనుగోలు చేయకుండా పార్కులోని ఏర్పాటు చేసిన చిరు వ్యాపారులు విక్రయించే కేంద్రాల వద్ద కొనుగోలు చేసి వారికి ఆర్థికంగా తోడ్పాటు అందించాలని అన్నారు. తద్వారా చిరు వ్యాపారులను ప్రోత్సహించి ఉపాధి కల్పించినట్టు అవుతుందని తెలిపారు. విక్రయ కేంద్రాలలో చూడ, దయివడ, బెల్లం గులాబి పూలు, తోటకూర గారెలు, ఎగ్ లెస్ కేకులు, చకోడీలు, ఖారా, బిస్కెట్లు, చిరుధాన్యాలతో తయారుచేసిన తినుబండారాలు, చిప్స్, గవ్వుప్ ఇతర తిను పదార్థాలు లభిస్తాయని, సందర్శకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని చిరు వ్యాపారులను ప్రోత్సహించాలని తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ తహసిల్దార్ రమేష్, మున్సిపల్ సిబ్బంది, చిరు వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములను కాపాడాలి

- **ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్న భూకబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి**
- **ఆసిఫాబాద్ డంపింగ్ యార్డ్ పక్కనే ఉన్న BDPP ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన వారి పై చర్యలు తీసుకోవాలి**




**ఆసిఫాబాద్ జిల్లా, ఫిబ్రవరి 4 (నినాదం న్యూస్)** కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో ఇష్ట రాజ్యాంగ BDPP ప్రభుత్వ భూములను కబ్జా దారులు భూమిని చదును చేసి అక్రమ వ్యక్తులు వేసుకొని కబ్జాలు చేస్తున్నారు, జిల్లా కేంద్రంలోని రాజంపేట శివారులో గల BDPP ప్రభుత్వ భూమి డంపింగ్ యార్డ్ పక్కన చదును చేసి కబ్జాదారులు వెంచర్లు వేయడానికి సిద్ధమ య్యారు, జిల్లా కేంద్రంలో ఉన్న రెవెన్యూ అధికారులు చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారు, ఇది అదును చేసుకొని కబ్జాదారులు ఇష్టారాజ్యంగా ఆసిఫాబాద్ చుట్టుపక్కల ఉన్నటువంటి భూమిని కబ్జా చేసుకుని వెంచర్లు వేసుకుంటున్నారు, ప్రభుత్వ భూములను కాపాడేసిన బాధ్యత జిల్లా అధికారులపై ఉంది, జిల్లాలో ప్రభుత్వ భూమి ఉంటే ప్రభుత్వ కార్యాలయాలు కానీ విద్యార్థులకు భవనాలు కానీ ఇలా అనేకంగా ప్రభుత్వ భూములలో ప్రభుత్వం మంజూరు చేసిన భవనాలను నిర్మించుకోవడానికి అవకాశం ఉంటుంది ప్రభుత్వ భూమి లేకుంటే భవనాలు నిర్మించలేము అప్పుడు ప్రైవేట్ స్థలాలను కొనుక్కొని నిర్మించుకోవాల్సి ఉంటుంది కావున ఇప్పుడున్న ప్రభుత్వ భూములను కాపాడుకోవాల్సిన బాధ్యత జిల్లా ప్రభుత్వ యంత్రాంగం పై ఉంది అంతేకాదు భూకబ్జాదారులు ఇష్టారాజ్యంగా చెలరేగి %దీఋలా% ప్రభుత్వ భూమిని కబ్జాలు చేస్తున్నారు, వారిపై పిడిఎఫ్ష నమోదు చేసి జైళ్లకు పంపాల్సిన అవసరం ఎంతైనా ఉంది వెంటనే ఆశీర్వాదం జిల్లా కేంద్రంలోని రాజంపేట శివారులో డంపింగ్ యార్డ్ పక్కన చదును చేసిన %దీఋలా% ప్రభుత్వ భూమిని కాపాడాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ జిల్లా కమిటీగా కోరుతున్నాము.

# కార్మికులకు కనీస వేతనాలు చెల్లించండి

**ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఉపేందర్**



**ఆసిఫాబాద్ ఫిబ్రవరి 4 (నినాదంన్యూస్):** ప్రభుత్వ ఆసుపత్రులలో పనిచేస్తున్న థర్డ్ పార్టీ కాంట్రాక్టు ఉద్యోగులు, శానిటేషన్ ,పేషంట్ సెక్యూరిటీ సిబ్బందికి కనీస వేతనాలు 26,000 ఇవ్వాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదివారం రోజున స్థానిక జిల్లా ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటుచేసిన జిల్లా కమిటీ సమావేశంలో సమావేశంలో అన్నారు. ఆదివారం రోజున మెడికల్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కమిటీ సమావేశమును నిర్వహించారు .గత 20 సంవత్సరాలుగా చాలీచాలని జీతాలు తీసుకుంటూ పేద బడుగు బలహీన వర్గాలకు సేవలు అందిస్తున్నారని తెలిపారు వీరి శ్రమ దోపిడికి గురవుతుందన్నారు అలాగే చట్టప్రకారం ఇవ్వాల్సిన పండుగ , జాతీయ మరియు అర్జిత సెలవులు అమలు చేయాలని తెలిపారు ఈనెల 16న నిర్వహించ నున్న దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ఆయన కోరారు తెలంగాణ రాష్ట్రంలోని వివిధ వైద్య , ఆరోగ్య శాఖలైన బోధన ఆసుపత్రులలో వైద్య విధాన ఆసుపత్రిలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న 20 వేల మంది ఉద్యోగులు థర్డ్పార్టీ కాంట్రాక్ట్ ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారు, గత 20 సంవత్సరాలుగా వీరి వేతనాలలో మార్పు లేదన్నారు. కొమురం భీం జిల్లాలోని ఏడు సిహెచ్సి ఆసుపత్రులలో పనిచేస్తున్న ఉద్యోగులకు పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశా రు. ప్రతినెల 10వ తేదీ లోగా జీతాలు ఇవ్వాలని కోరారు.వేతనాలు సకాలంలో చెల్లించని కాంట్రా క్టర్లపై తగిన చర్యలు తీసుకోవాలన్నారు. డిఎం ఇ సర్కులర్ ప్రకారం 12093 జీతం చెల్లించాల్సి ఉండగా కొన్ని ఆసుపత్రులలో 10500 మాత్రమే ఇస్తున్న ఇస్తున్నారని తెలిపారు. ఈ విషయాన్ని సంబంధిత అధికారులకు తెలియజేసిన నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి జీతాలను సకాలంలో పూర్తిగా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈనెల 16నదేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. ఆసుపత్రులు శుభ్రంగా ఉంచడానికి పేషెంట్లకు సేవ లు అవసరం ఉన్నదని అన్నారు. కాంట్రాక్ట్,ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు.
44 కార్మిక చట్టాలను యదావిధిగా కొనసాగిం చాలని కోరారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక,కర్షక వ్యతిరేఖ విధానాలను అవలంబిస్తూ కార్పొరేట్లు ఊడిగం చేస్తుందన్నారు. దేశ వ్యాప్త సమ్మెలో అన్నీ వర్గాల ప్రజలు, కార్మికులు, కర్షకులు పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో ఏ ఐ టీ యూ సీ జిల్లా అధ్యక్షుడు దివాకర్, కార్యదర్శి మల్లేష్,మెడికల్ కార్మికులు పాల్గొన్నారు.

## భారతీయ మరాఠా
# మహా సంఘ్ జిల్లా కమిటీ ఎన్నిక



**సిర్పూర్, ఫిబ్రవరి 04(నినాదం న్యూస్):** కొమురం భీం ఆసిఫాబాద్ భారతీయ మరాఠా మహా సంఘ్ జిల్లా కమిటీని ఏకగ్రవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ గార్గే, రాష్ట్ర యువ అధ్యక్షుడు బాజీరావ్ బొస్లే, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సప్ర శ్రీనివాస్ లు తెలిపారు. జిల్లా గౌరవ అధ్యక్షుడిగా ఎల్ములే దత్తు పటేల్, అధ్యక్షుడిగా అల్లం తులసిరామ్, ఉపాధ్యక్షుడిగా కిర్మరే శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శులుగా దంద్రే విలాస్, ఎల్ములే దీలిప్ పటేల్ ను ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. ఈ మేరకు ఆదివారం హైదరాబాద్ లో ఆర్డర్ కాపీని అందజేశారు. ఈ కార్యక్రమంలో సిర్పూర్ నియోజక వర్గ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి ఎల్ములే మనోహర్ పటేల్ తదితరులు ఉన్నారు.

## కాక వెంకటస్వామి మెమోరియల్
# క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం




**మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 4 (నినాదం న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని ఎఎంసి క్రీడమైదానంలో కాకా గడ్డం వెంకట స్వామి స్మారకార్థం పెద్దపల్లి పార్లమెంట్ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను బెల్లంపల్లి,చెన్నూరు ఎమ్మెల్యేలు గడ్డం వినోద్,వివేక్,కాంగ్రెస్ యువనేత గడ్డం వంశీకృష్ణ లు ముఖ్య అతిథులుగా హాజరై పోటీలను ఆదివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు కాకా చిత్రపటానికి పూలమా లలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం వారు మాట్లాడుతు క్రీడల్లో గెలుపు,ఓటములు సహజమని క్రీడాకారులు క్రీడా పోటీల్లో క్రీడా స్ఫూర్తితో పాల్గొని పోటీలను విజయవంతం చేయాలని కోరారు.నిర్వాహకులు ఎంతో శ్రమపడి,అతి తక్కువ సమయంలో పార్లమెంటు స్థాయిలో ఈ క్రికెట్ క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమని వారు నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందిం చారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ మత్తమారి సూరిబాబు,మాజీ మార్కెట్ కమిటి చైర్మెన్ కారుకూరి రాంచందర్, టిపిసిసి రాష్ట్ర ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరీ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు



**మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 4 (నినాదం న్యూస్):** రాష్ట్రంలోని నిరుపేద దళితులకు దళిత బంధు,3ఎకరాలు భూమి లాంటి పథకాలను అమలు చేయాలని మాల మహానాడు ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు డా పసుల రాంమూర్తి,రాష్ట్ర అధ్యక్షులు జూపాక సుధీర్ లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క ను ఆదివారం హైదరాబాదు లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి ఎబిసిడి వర్గీకరణ విషయమై సుదీర్ఘంగా చర్చించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఎస్ సి,ఎస్ టి చైర్మన్ ను జిల్లాకు ఒకరిని ఏర్పాటు చేయాలని,అదేవిధంగా దళిత బంధు పథకాన్ని పునః పరిశీలించాలని ఆయనను కోరారు.ఉప ముఖ్యమంత్రి ని కలిసిన వారిలో జాతీయ ఉపాధ్యక్షుడు ముత్తమాల పుల్లయ్య,జాతీయ ప్రధాన కార్యదర్శి దాసండ్ల ప్రభాకర్,జాతీయ కార్యదర్శులు మాదాసు మహేందర్,కాసర్ల యాదగిరి,సందుల గంగారాం,పసుల యాదగిరి,రాష్ట్ర ఉపాధ్యక్షులు సోగాల కిష్టయ్య,ఉసిల్ల కుమార్,అమర్,పెరుమాండ్ల రాజు,సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయరంగ పురోగతికై ప్రభుత్వ పథకాలు ఉపయోగించుకోవాలి

### -ఎమ్మెల్యే ప్రేం సాగర్ రావు,కలెక్టర్ సంతోష్




**మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 4 (నినాదం న్యూస్):** వ్యవసాయ రంగం పురోగతి కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల కోసం రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు.ఆదివారం మంచిర్యాలలోని పద్మనాయక ఫంక్షన్ హాలులో మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేం సాగర్ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు అవగాహన సదస్సులో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ వ్యవసాయ,బ్యాంకు,హార్టికల్చర్, ఉద్యానవన,కృషి విజ్ఞాన కేంద్రం,పశుసంవర్ధక అధికారులు,రైతులను ఉద్దేశించి మాట్లాడారు.బ్యాంకు అధికారులు రుణాల కోసం వచ్చే రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దని కోరారు.రైతులు వ్యవసాయ రంగంలో అభివృద్ధి చెందడానికి నవీన పద్ధతులు నేర్చుకోవాలని పిలుపునిచ్చారు.ఎమ్మెల్యే మాట్లాడుతు మంచిర్యాల నియోజకవర్గంలోని రైతులు సంవత్సరంలో 3పంటలు వేసే దిశగా ఆలోచన చేయాలని అందుకు అధికారుల సహకారం,ప్రోత్సహం అందించాలని అన్నారు.సాగునీరు అందుబాటులో ఉన్నందున రైతులు వరి,కూరగాయలు ఇతర లాభాల పంటలు వేసి ఆర్థికంగా ఎదగాలని ఆయన కోరారు.మహారాష్ట్ర,కర్ణాటక నుండి కూరగాయలు మంచిర్యాలకు దిగుమతి అవుతున్నాయని అన్నారు.ఈ ప్రాంతంలోను కూరగాయలు పండిస్తే లాభసాటిగా ఉంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.పాడి పంటలను వృద్ధి చేయాలని సూచించారు.పాడి ద్వారా పాల ఉత్పత్తి పెంచాలని ఆయన కోరారు.రైతులకు అన్ని విధాలుగా సహకారం అందిస్తానని అన్నారు.వ్యవసాయ రంగం అభివృద్ధి తన లక్ష్యమని అన్నారు.సదస్సులో రైతులు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను ఆయన సందర్శించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాహుల్,లీడ్ బాంక్ రీజినల్ మేనేజర్ అపర్ణ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ,బిజెపి సీనియర్ నాయకుడు గొనె శ్యాం సుందర్ రావు,నాయకులు బొడ్డు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ ప్రాణాంతక వ్యాధి కాదు అందరం కలిసి నిర్మూలిద్దాం

### -మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ కరీంనగర్
### -శాసనసభ్యులు గంగుల కమలాకర్



**కరీంనగర్, ఫిబ్రవరి 4(నినాదం న్యూస్ ):** క్యాన్సర్ అనేది ప్రాణాంతక వ్యాధి కాదని దానిని అందరం కలిసి నిర్మూలిద్దాం అని నేడు సాధారణ జబ్బుగా క్యాన్సర్ మారిందని కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ అన్నారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా నగరంలోని స్థానిక టీటీడీ కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన మహిళలకు ఉచిత క్యాన్సర్ అవగాహన మరియు నిర్ధారణ పరీక్షల వైద్య శిబిరాన్ని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ గారితో కలిసి కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గంగుల కమలాకర్ మాట్లాడుతూ.. క్యాన్సర్ ను మొదట్లో నిర్ధారిస్తే వ్యాధి నయం చేసుకోవ చ్చని..క్యాన్సర్ అనగానే బావితరం ఏమవుతుందో అనే ఆందోళన నేడు నెలకొందని అన్నారు. మనం నిత్యం తినే ఆహారం పురుగుల మందులు వాడకం లేని పంటలు పండే పరిస్థితి లేదని..చివరకు తాగే పాలు కూడా కల్తీ మయం కావడంతో క్యాన్సర్ బారిన పడుతున్నామని అన్నారు. గుండె పోటు వంటి వ్యాధులకు కూడా గతంలో అవగాహన లేక వ్యాధి పెరిగి గుండేపోట్లకు గురయ్యేవారమని కాలక్రమేణా వాటిపై అవగాహన పెరిగి పెరిగిన వైద్య రంగంతో తీవ్రతను తగ్గించుకోగలిగామని అన్నారు. నేడు క్యాన్సర్ పట్ల కూడా అదే విధంగా అవగాహన పెంచుకొని మొదట్లోనే వ్యాధి నిర్ధారణ చేసుకుంటే క్యాన్సర్ నయం చేసుకోవచ్చని తెలిపారు. క్యాన్సర్ పరీక్షలకు మహిళలు భయపడాల్సిన అవసరం లేదని అన్నారు. ప్రజలకు సేవచేసే భాగ్యం వైద్యులకు దక్కిందని వైద్యులు క్యాన్సర్ నిర్మూలన కోసం అవసరం అయితే నిర్బంధ పరీక్ష జరిపి వారి కుటుంబాలను కాపాడాలని కోరారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ యాదగిరి సునీల్ రావు, కార్పొరేటర్లు వాల రమణ రావు, గుగ్గిల్ల జయశ్రీ, ఎడ్ల సరిత, పిట్టల వినోద, నాంపల్లి శ్రీనివాస్, గంట శ్రీనివాస్, కుర్ర తిరుపతి, మాజీ ఎంపీ వినోద్ సతీమణి వైద్యురాలు మాధవి పలువురు ప్రతిమ చల్మెడ ఆసుపత్రుల వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# మనం కలలు కన్న తెలంగాణ ఇంకా సిద్ధించలే



**కరీంనగర్, ఫిబ్రవరి 4 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 10 ఏళ్లైనప్పటికీ ప్రజలు కలలు కన్న స్వేచ్ఛాయుత వాతావరణం ఇంకా ఏర్పడ లేదని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యేక రాష్ట్రం కోసం బలిదానాలు చేసిన, పోరాడిన ఉద్యమకారులు ఆశయాల కోసం పోరాడక తప్పని పరిస్థితులున్నాయని పేర్కొన్నారు. ఈరోజు ఉదయం ఆర్టీసీ వర్క్ షాపు సమీపంలోని పద్మశాలి హాస్టల్ లో ఎంపీ లాడ్స్ కు సంబంధించి రూ.10 లక్షల నిధులతో ఏర్పాటు చేసిన భవన నిర్మాణానికి బండి సంజయ్ భూమి పూజ చేశారు. అనంతరం పద్మ కాలనీలో రూ.10 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న పద్మశాలి కమ్యూనిటీ హాలు నిర్మాణానికి భూమి పూజ చేశారు. అక్కడి నుండి కరీంనగర్ లోని జిల్లా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో జరిగిన 'జన సైన్యం' ఆన్ లైన్ దినపత్రిక అధినేత స్వామి నిర్వహించిన అవార్డుల ప్రదానోత్సవం కార్యక్రమానికి హాజర య్యారు. బండి సంజయ్ తోపాటు నగర మాజీ మేయర్ రవీందర్ సింగ్ తదితరులు హాజరైన ఈ కార్యక్రమంలో బండి సంజయ్ మాట్లాడుతూ, పై విధంగా స్పందించారు. ఏ ఆశయం కోసం రాష్ట్రాన్ని సాధించుకున్నామో, ఆ ఆశయాల కోసం అందరం కలిసి పోరాటాలు చేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. తెలంగాణ ఉద్యమంలో కరీంనగర్ పాత్ర మరువలేనిదన్నారు. ఇందుకోసం ఉద్యోగులు, నాయకులుసహా రాజకీయాలకు అతీతంగా ఉద్యమాలు చేశారన్నారు. శ్రీకాంతాచారి, సుమన్, యాదయ్య వంటి ఉద్యమకారులు స్వేచ్ఛాయుత తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలనే త్యాగం చేశారన్నారు. వారి ఆశయాల కోసం మళ్లీ పోరాటం చేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. అనంతరం తెలంగాణ ఉద్యమ కారులను బండి సంజయ్ సన్మానించారు. వీరితోపాటు దసరా, బతుకమ్మ, సంక్రాంతి పండుగల సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీలో విజేతలైన వారికి మెమెంటోలను అందజేశారు. అంతకు ముందు ఆర్టీసీ వర్క్ షాపు ఎదురుగానున్న పద్మశాలి భవన్ లో హాస్టల్ అదనపు గదుల నిర్మాణానికి భూమి పూజ చేసిన అనంతరం బండి సంజయ్ మాట్లాడుతూ రాష్ట్రంలో పద్మశాలీల పరిస్థితి దుర్భరంగా ఉందని, పద్మశాలీల వృత్తితో జీవనం కూడా గడవలేని స్థితి నెలకొందన్నారు. ఈ నేపథ్యంలో పద్మశాలి సంఘం నేతలు ఆ సామాజిక విద్యార్థుల భవిష్యత్తు కోసం చేస్తున్న కార్యక్రమాలు అభినందనీయమన్నారు. అందులో భాగంగా పద్మశాలి భవనంలో అదనపు గదులను నిర్మించడం ద్వారా మరింత విద్యార్థులకు వసతి సౌకర్యం కల్పించే అవకాశం ఉందన్నారు. అందుకోసం ఎంపీ లాడ్స్ నుండి రూ.10 లక్షల నిధులను కేటాయించానని, మళ్లీ ఎన్నికల అనంతరం మరింతగా ఆర్థిక సాయం చేస్తానని హామీ ఇచ్చారు. పద్మశాలీ సంఘం నేతలు చేస్తున్న కార్యక్రమాలన్నింటికీ తనవంతు సాయం అందిస్తానని చెప్పారు.ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమం లో పాల్గొన్న రాజా నాగేంద్ర శర్మ ను ఘనంగా సన్మానించారు.

# అమ్మఒడి ఆధ్వర్యంలో అన్నదానం



**మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 4 (నినాదం న్యూస్):**

రాజా విద్యానికేతన్ ఉన్నత పాఠశాల 2005,2006 పూర్వ విద్యార్థుల ఆద్వర్యంలో అమ్మఒడి ఎన్జీవో అన్నదాత ప్రాజెక్టు టెక్నో డాన్స్ అకాడమీ నిర్వహణలో ఆదివారం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.ఎంతోమంది ఆకలితో అలమటించే వారి ఆకలి తీరుస్తు బెల్లంపల్లిలో 234వ వారాల పాటుగా ఈ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.ఆదివారం సోల్లేటి రాజారెడ్డి జ్ఞాపకార్థంగా రాజా విద్యానికేతన్ పాఠశాల పూర్వ విద్యార్థుల సహకారంతో అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఒడి అన్నదాత ప్రాజెక్ట్ వ్యవస్థాపకులు అజ్మీరా మోహన్,మంచిర్యాల జిల్లా బ్రాంచ్ మేనేజర్,టెక్నో డాన్స్ అకాడమీ గ్రాండ్ మాస్టర్ హనుమాండ్ల మధుకర్,సభ్యులు హనుమాండ్ల సువర్ణ,నారయణ,రంగ సురేష్,మేదరి రవి,బియ్యాల ఉపేందర్,సిద్దమల్ల రఘు,చెందుపట్ల లింగమూర్తీ,యూసుఫ్,శివ తదితరులు పాల్గొన్నారు.

# మూడవ రోజు కొనసాగుతున్న వర్కింగ్ జర్నలిస్టుల రిలేనిరాహార దీక్ష

- మా పాత్రికేయుల మధ్య ఐక్యమత్యాన్ని చీల్చే కుట్ర..
- మా పాత్రికేయులంతా ఐక్యంగానే ఉంటాం...
- న్యాయం సాధించేంత వరకు పోరాడుతాం...
- పాత్రికేయులు ఎర్రసాని సతీష్



**చౌటుప్పల్ ఫిబ్రవరి 4(నినాదం న్యూస్):** చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో ప్రభుత్వ భూములను అధికారులు సమగ్ర సర్వే ప్రకారం పరిరక్షించాలని కోరుతూ చౌటుప్పల్ మండల విలేకరులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలు ఆదివారంకు 3వ రోజుకు చేరుకుంది. 3వ రోజు రిలే నిరాహార దీక్ష నిర్వహిస్తున్న సందర్భంగా పాత్రికేయులు ఎర్రసాని సతీష్ మాట్లాడుతూ...చౌటుప్పల్ పురపాలక పరిధి వలిగొండ రోడ్డు లోని 113,114, సర్వే నెంబర్లలో ప్రభుత్వ భూమిని కొంతమంది భూ కబ్జాదారులు కబ్జాచేశారని అట్టి భూమిని సమగ్ర సర్వే నిర్వహించి ప్రభుత్వ అధికారులు కాపాడాలని కోరారు. నిరుపేద జర్నలిస్టులు ఎన్నో సంవత్సరాల నుండి జర్నలిజం నమ్ముకుని పనిచేస్తున్న జర్నలిస్టులకు ఆ భూమిలో ఇళ్ల స్థలాలను కేటాయించాలని వారు కోరారు. ఎంతోకాలంగా స్థానికంగా జర్నలిజాన్ని నమ్ముకొని సేవ చేస్తున్న జర్నలిస్టులు ఎన్నో ఒడిదుడుగులను ఎదుర్కొంటూ మీడియా రంగంలో పనిచేస్తున్నామని తెలిపారు.ఈ వృత్తి మీదనే ఇష్టంతో ఎంతోమంది సామాజిక సేవలో భాగంగా ఎలాంటి వేతనాలు లేకుండా ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారాధిగా నిరంతరం పనిచేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ భూమిని కబ్జాదారుల చేతిలో పడకుండా అధికారులు కాపాడి అట్టి స్థలంలో ఎంతోకాలంగా ఇళ్లస్థలాల కోసం ఎదురుచూస్తున్న వర్కింగ్ జర్నలిస్టులందరికి ఇవ్వాలని కోరారు. న్యాయబద్ధమైన రిలే నిరాహార దీక్షను కావాలని కొంతమంది దురుద్దేశంతో మా పాత్రికేయుల మధ్య ఐక్యమత్యాన్ని చీల్చే కుట్ర జరుగుతుందని వాపోయారు.మా పాత్రికేయులంతా ఎప్పుడు ఐకమత్యంగానే ఉంటామని అన్నారు. ప్రభుత్వ భూమిని కాపాడాలని సదుద్దేశంతో చేసే దీక్ష న్యాయం సాధించేంతవరకు పోరాడుతామని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నిరుపేదలైన చౌటుప్పల్ వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించి ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మండల పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు కేటాయించాలి

- జర్నలిస్టులందరికీ ఆరోగ్య భీమా వర్తింపజేయాలి
- టియుడబ్ల్యూజే నల్గొండ జిల్లా సహాయ కార్యదర్శి పి.లక్ష్మీకాంత్




**చౌటుప్పల్ ఫిబ్రవరి 4( నినాదం న్యూస్):** చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో ప్రభుత్వ భూములను అధికారులు సమగ్ర సర్వే ప్రకారం పరిరక్షించాలి అని కోరుతూ చౌటుప్పల్ మండల విలేకరులు చేస్తున్న రిలే నిరాహార దీక్ష ఆదివారం కు మూడవ రోజుకు చేరుకున్నాయి మూడవరోజు రిలే నిరాహార దీక్ష చేస్తున్న జర్నలిస్టులకు టియుడబ్ల్యూజే (ఐ జే యు) నల్లగొండ జిల్లా సహాయ కార్యదర్శి పి . లక్ష్మీకాంత్ ఆదివారం దీక్ష శిబిరానికి వచ్చి జర్నలిస్టులకి పూలదండలు వేసి వారికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చౌటుప్పల్ పట్టణంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు.చౌటుప్పల్ లోని వలిగొండ రోడ్డులో గల 113,114 సర్వే నెంబర్లలో గల ప్రభుత్వ భూములలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.జర్నలిస్ట్ ల ఇళ్ల స్థలాల కేటాయింపులో గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని మండిపడ్డారు.ఎన్నికల ముందు స్థానిక శాసనసభ్యులు కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి నిరుపేదలైనటువంటి జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇస్తానన్న హామీని నెరవేరుస్తారని ఆశిస్తున్నామన్నారు. అంతేకాక ప్రతి జర్నలిస్టుకి 10 లక్షల ఆరోగ్య భద్రత వర్తించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని అన్నారు.ఈరిలే నిరాహార దీక్ష కార్యక్రమంలో చౌటుప్పల్ మండల పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్.ఎం.పి మునగాల మండల అధ్యక్షుడిగా పులి రాంబాబు ఎన్నిక



**మునగాల,ఫిబ్రవరి04 (నినాదం న్యూస్):** మునగాల మండల కేంద్రం ది మునగాల పబ్లిక్ స్కూల్ ఆవరణంలో ఆదివారం జరిగిన తెలంగాణ ఆర్.ఎం.పి మరియు పీ.ఎం.పి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు.ఈ సమావేశంలో మునగాల మండల పరిధిలోని ఆర్.ఎం.పి మరియు పి.ఎం.పి లు సుమారు 50 మంది పాల్గొన్నారు. ఈ సమావేశంలో మునగాల మండలానికి చెందిన ఆర్.ఎం.పి మండల అధ్యక్షుడుగా పులి రాంబాబు ను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ప్రధాన కార్యదర్శిగా మురళీకృష్ణ కోశాధికారిగా బిక్షం ఆర్గనైజింగ్ సెక్రటరీగా సైదిరెడ్డి లను నియమించారు. సంఘ రాష్ట్ర నాయకులు బ్రహ్మం, సూర్యాపేట జిల్లా కార్యవర్గసభ్యులు అధ్యక్షులు లక్ష్మీ నరసయ్య,లింగయ్య,నాగరాజు లు ఎన్నికలో సంఘ ప్రతినిధులుగా పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు వెంకటప్పచారి, కోదాడ నియోజకవర్గం నాయకులు తన్నీరు సత్యనారాయణ,నడిగూడెం మండల అధ్యక్షుడు శ్రీరాములు, లింగయ్య, చంద్రమౌళి, శంకర్, శ్రీను, జానీ పాషా, అంజి, కత్తి వెంకన్న,రాజు తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబానికి హాకర్స్ అసోసియేషన్ చేయూత

**మల్కాజిగిరి, ఫిబ్రవరి 4(నినాదం న్యూస్)** మల్కాజిగిరి ప్రాంతంలో గత కొన్ని సంవత్సరాలుగా ఇంటింటికి దిన పత్రికలు పంపిణీ చేస్తూ జీవనం సాగిస్తున్న కలవల ధనరాజ్ 51 గత నెల 21న గుండెపోటుతో మరణించాడు. ఆయనకు భార్య ముగ్గురు పిల్లలు. పేద కుటుంబానికి చెందిన ధనరాజ్ మరణం పట్ల న్యూస్ పేపర్ హాకర్స్ అసోసియేషన్ మల్కాజ్గిరి కమిటీ తీవ్ర సంతాపం వెలిబుచ్చింది. ఈ మేరకు అసోసియేషన్ సభ్యుల సహకారంతో ధనరాజ్ కుటుంబానికి 24 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆయన కుటుంబ సభ్యులకు ఆదివారం అందజేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు అనంతయ్య , శ్రీకాంత్, ఎస్ రాజు, శ్రీకాంత్, శ్రీనివాస్, లక్ష్మారెడ్డి తదితరులతో పాటు పలువురు పాల్గొన్నారు.

# మునగాల మండలంలో కోతుల బెడద.. భయాందోళనలో ప్రజలు..



**మునగాల,ఫిబ్రవరి 4 (నినాదం న్యూస్):** మునగాల మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో కోతుల బెడదతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గ్రామాలలో పలు ప్రాంతాల్లో కోతులు అధిక సంఖ్యలో సంచరిస్తూ పిల్లలు, వృద్ధులపై దాడులకు పాల్పడుతున్నాయి. కోతులు తమ ఆహారం కోసం ఇడ్లలలో జొరబడి నానా బీభత్సం చేస్తున్నాయని గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఆహార పదార్థాలను ఎత్తుకెళ్తున్నాయని వాటిని వెళ్లగొట్టబోతే మీద పడి కరుస్తున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. రోజురోజుకు కోతల సంఖ్య ఇబ్బడి ముబ్బడిగా పెరుగుతున్న అటు అధికారులు కానీ ఇటు ప్రజాప్రతినిధులు కానీ పట్టించుకోవడంలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలోని కలకోవ, తాడువాయి, భరాఖత్ గూడెం, ముకుందాపురం, ఆకుపాముల నారాయణగుడెం, తదితర గ్రామాలలో వృద్ధులు,మహిళలు చిన్నపిల్లలు ఒంటరిగా వెళ్లాలంటే దారిలో ఎక్కడ కోతులు మీద పడి కరుస్తాయో అని భయాందోళనను వ్యక్తం చేస్తున్నారు. ఉదయం వేళల్లో పిల్లలను పాఠశాలలకు పంపియాలంటే తల్లిదండ్రులు వెంట వెళ్ళాల్సి వస్తుందని, తిరిగి పాఠశాల నుండి తీసుకరావాల్సి వస్తుందని అంటున్నారు.ప్రజలు నివాసం ఉంటున్న ఇండ్ల మధ్య గుంపులు గుంపులుగా కోతులు సంచరిస్తూ భయాందోళనలకు గురి చేస్తున్నాయి.ఇకనైనా అధికారులు స్పందించి గ్రామాల్లో కోతుల బెడదను నివారించాలని లేనిపక్షంలో రోజురోజుకు పెరుగుతున్న కోతుల సంఖ్యతో జనజీవనస్రవంతి అతలాకుతలం కాక తప్పదని ప్రజలు వాపోతున్నారు.

# ఉత్సాహంగా సాగిన పోలీస్, ప్రెస్ ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్

- క్రికెట్ మ్యాచ్‌ను ప్రారంభించిన జిల్లా ఎస్పీ శ్రీ సన్ ప్రీత్ సింగ్
- విజేతగా నిలిచిన పోలీస్ టీం



**జగిత్యాల, ఫిబ్రవరి 04(నినాదం న్యూస్):** జిల్లా పోలీస్ టీం వర్సెస్ ప్రెస్ టీం ల మధ్య జరిగిన క్రికెట్ మ్యాచ్ ఉత్సాహంగా సాగింది. ఆదివారం జిల్లాలోని స్థానిక గీత విద్యాలయం మైదానంలో పోలీస్ వర్సెస్ ప్రెస్ మధ్య నిర్వహించిన ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ ను జిల్లా ఎస్పీ ప్రారంభించారు. మొదటగా ఎస్పీ టాస్ గెలిచిన జిల్లా పోలీసు జట్టు మొదటగా బ్యాటింగ్ చేపట్టారు. ఎస్పీ బ్యాటింగ్ చేసి పోటీలను ప్రారంభించారు. మొదట బ్యాటింగ్ చేసిన పోలీసు జట్టు నిర్ణీత 12 ఓవర్లకు 5 వికెట్స్ కోల్పోయి 133 పరుగులు చేయగా, బ్యాటింగ్ ప్రారంభించిన ప్రెస్ జట్టు నిర్ణీత 12 ఓవర్లలో 9 వికెట్స్ ను కోల్పోయి 83 లో పరుగులు చేయడంతో పోలీస్ జట్టు 50 పరుగుల తేడాతో విజయం సాధించింది. అనంతరం విజేతలకు ఎస్పీ బహుమతులు అందించారు. ఈ క్రికెట్ మ్యాచ్ లో బెస్ట్ ఆల్ రౌండర్ గా పోలీస్ జట్టు నుండి కోరుట్ల సీఐ ప్రవీణ్ కుమార్ కి లభించడం జరిగింది. బెస్ట్ బ్యాట్స్ మెన్ గా పోలీస్ టీం నుండి వెంకటేష్ (32 రన్స్ ),బెస్ట్ బౌలర్ గా పోలీస్ టీం నుండి ఇన్స్పెక్టర్ నరేష్ (3 వికెట్స్),బెస్ట్ ఫీల్డర్ గా ప్రెస్ టీమ్ నుండి లక్ష్మణ్ కు లభించింది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందుతుందని నిత్యం బిజీగా ఉండే పోలీసులు, జర్నలిస్టులు కొంత సేపు ఆహ్లాదకరంగా గడిపారని అన్నారు. ప్రెస్, పోలీసుల మధ్య మంచి కో – ఆర్డినేషన్ ఉండడానికి ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ నిర్వహించడం జరిగిందని వెల్లడించారు. ప్రతి సంవత్సరం ఒక సారి ఈ విధంగా క్రికెట్ మ్యాచ్ కండక్ట్ చేయడం ద్వారా ప్రతి ఒక్కరికీ ఆటవిడుపుతో పాటు మంచి టీమ్ స్పిరిట్ వస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు ప్రభాకరరావు, భీమ్ రావు డీఎస్పీలు వెంకట స్వామి ,రవీంద్ర కుమార్, జగిత్యాల జిల్లా ప్రెస్ అధ్యక్షులు చిట్టి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ప్రదీప్ కుమార్, పట్టణ కార్యదర్శి మల్లారెడ్డి, పాత్రికేయులు సూర్యం, మహేష్, ఆదిల్ ,మధు,ఎస్సై ఇన్స్పెక్టర్ నాగేశ్వర రావు,సి.ఐ లు నరేష్, ప్రవీణ్ కుమార్ ,లక్ష్మీనారాయణ, ఆరిఫ్ అలీ ఖాన్, ఆర్ ఐ జానీ మియా, రామకృష్ణ, వేణు, ఎస్.ఐ లు, పాత్రికేయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రానున్న ఎన్నికలలో వినోద్ కుమార్ విజయం ఖాయం

- మాజీ ఏంఎల్ఏ రసమయి బాలకిషన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జివి రామకృష్ణ రావు



**కరీంనగర్, ఫిబ్రవరి 4 (నినాదం న్యూస్):** బి ఆర్ ఎస్ పార్టీ సన్నాహక సమావేశం సోమవారం రోజున అలుగునూరు లోని లక్ష్మి నర్సింహా గార్డెన్ లో ముఖ్య కార్యకర్తల సమావేశానికి మాజీ మంత్రి సిద్దిపేట శాసనసభ్యులు టి హరీష్ రావు ముఖ్య అతిథిగా హాజరవుతున్నారు రానున్న పార్లమెంట్ ఎన్నికల లో దశ, దిశ నిర్దేశం కొరకు బి ఆర్ ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ తో కలిసి వస్తున్నారు అని మాజీ ఏం ఎల్ ఎ రసమయి బాలకిషన్ ఆదివారం రోజున మానకొండూర్ లోని పార్టీ ఆఫీస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో పార్టీ జిల్లా అధ్యక్షులు జి వి రామకృష్ణ రావు తో కలిసి పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ,మాకు పది సంవత్సరాలు ప్రజలు అధికారం ఇచ్చారు మా నియోజకవర్గం గ్రామాలల్లో 90 శాతం పనులు పూర్తి చేశాను అయిన ప్రజలు కొత్త ధనాన్ని కోరుకొన్నారు. అయిన రాబోయే ఐదు సంవత్సరాలల్లో ప్రజల తరుపున నిలబడి ఇక్కడే ఉండి ప్రతిపక్షం పాత్ర నిర్వహించడం జరుగుతుంది అని చెప్పారు. గాడిసిన ఐదు యేండ్లు లో బండి సంజయ్ ఏం పి గా ఒక్క రూపాయి కూడ తేలేదు వినోద్ కుమార్ వున్నప్పుడు మా నియోజకవర్గం కొరకు ఎన్నో నిధులు తెచ్చారు కాబట్టి రాబోయే ఎన్నికలల్లో మా మానకొండూర్ నియోజకవర్గం నుండి అత్యధిక మెజారిటీ ఇచ్చి పార్లమెంట్ లో మన తరుపున పోరాడటం కొరకు ఏంపి గా కచ్చితంగా వినోద్ కుమార్ ను గెలిపించండని కార్యకర్తలను కోరారు.అనంతరం సోమవారం రోజున అలుగునూర్ లోని లక్ష్మీనర్సింహా గార్డెన్ లో జరుగు సమావేశ ఏర్పాట్లను మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణ రావు, మానకొండూర్ జడ్పీటీసి తాళ్లపెల్లి శేఖర్ గౌడ్ తో కలిసి పరిశీలించారు.

# పేదలకు భూములు పంచేంతవరకు పోరాటం ఆగదు



**కరీంనగర్, ఫిబ్రవరి 4 (నినాదం న్యూస్ ):** జగిత్యాల జిల్లాలో వందలాది ఎకరాలలో సుమారుగా 15 వేల మంది పేదలను సమీకరించి,భూ పోరాటం చేసిన 9 మంది నాయకులు గత 20 రోజులుగా కరీంనగర్ జైల్లో నుండి విడుదల అయిన సందర్భంగా సిపిఎం రాష్ట్ర కరీంనగర్ జిల్లా నాయకత్వం పూల మాలలు వేసి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పైల్లా ఆశయ్య, కరీంనగర్ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని పోరాటం చేసిన నాయకులు పేదలపై అక్రమ కేసులు పెట్టి 20 రోజులుగా జైల్లో నిర్బంధించారని అన్నారు.అక్రమ కేసులు,బెదిరింపులు ఉద్యమాలను ఆపలేవని, పేదలకు ఇండ్లు ఇండ్ల స్థలాలు దక్కేంతవరకు సిపిఎం అన్ని ప్రజా సంఘాలను కలుపుకొని ఐక్యంగా ఉద్యమిస్తామని అన్నారు. 20 రోజులుగా జైల్లో ఉండి,పేదల కోసం పోరాటం చేసి విడుదలైన రమేష్, సులోచన,హేమలత,పోచయ్య, శంకర్,నాగరాజులకు పూలా మాలలు వేసి ఘనంగా స్వాగతం పలికారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి అర్హులైన పేదలందరికీ ఇండ్ల స్థలాలు, ఇంటి నిర్మాణానికి 5లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్ మాట్లాడుతూ, అసంఘటితరంగా కార్మికులకు, పేదలకు సిఐటియు అండగా ఉంటుందని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలైన ఇంటి స్థలాలు, ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల ఆర్థిక సహకారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కరీంనగర్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గిట్ల ముకుంద రెడ్డి, వర్ణవెంకటరెడ్డి,గుడికందుల సత్యం,జిల్లా కమిటీ సభ్యులు యు.శ్రీనివాస్,ఎద్ల రమేష్, నరేష్ పటేల్,నాయకులు పుల్లెల మల్లయ్య,జి.తిరుపతి తిప్పారపు సురేష్,విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐ నాయకులు, ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా భీమిడి శంకరాజీ 4వ వర్ధంతి వేడుకలు

**చౌటుప్పల్ .ఫిబ్రవరి 4(నినాదం న్యూస్):** సింగిల్ విండో చైర్మన్ గా,గ్రామ సర్పంచ్ గా భీమిడి శంకరాజీ ఎస్.లింగోటం గ్రామానికి అందించిన సేవలు మరువలేనివని వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య అన్నారు. చౌటుప్పల్ మండల కేంద్రంలోని ఎస్ లింగోటం గ్రామ మాజీ సింగిల్ విండో చైర్మన్,మాజీ గ్రామ సర్పంచ్ భీమిడి శంకరాజీ వర్ధంతి వేడుకలను కుటుంబ సభ్యుల సమక్షంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఉప్పుభద్రయ్య, సింగిల్ విండో వైస్ చైర్మన్ చెన్నగొని అంజయ్య, ఢిల్లీ మాధవరెడ్డి, మాజీ ఎంపిటిసి బాతరాజు నాగయ్యలు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఢిల్లీ నాగరాజు రెడ్డి ,మాజీ గ్రామ ఉపసర్పంచ్ గంగాధర్,వార్డ్ మెంబర్లు జ్యోతి, లింగస్వామి, ఆకుల మధు, గ్రామ శాఖ అధ్యక్షులు చేవెళ్లి శివకృష్ణ, చేవెళ్లి వెంకటేష్,తూర్పుంటి రమేష్, రాచకొండ నరసింహా, కుర్నాల వెంకటేష్ ,కుర్నాల రవి, తూర్పుంటి ఎల్లయ్య, పల్లం పాపయ్య,బొగ్గుల సాలయ్య, బోడిగె ఆనంద్,ఆకుల అశోక్, దేశగోని గణేష్, చొప్పరి జనార్ధన్,చొప్పరి రామలింగం, తూర్పింటి యాదయ్య,తదితరులు పాల్గొన్నారు.

## బాధితురాలికి ఆర్థిక సహాయం



**మల్యాల, ఫిబ్రవరి 4(నినాదం న్యూస్ ) :** గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న మల్యాల మండల కేంద్రానికి చెందిన తాటిపాముల ప్రియాంక అనే బాధితురాలికి నేస్తం హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు మ్యాదరి లవర్ కుమార్, మహమ్మద్ నాఫీసుద్దీన్ కొప్పుల అజయ్ బొట్ల శేఖర్ బండారి చందన్ కుమార్ తదితరులు ఉన్నారు.

## హెూటల్ ఆనంద్ భవన్ సీజ్..

**జగిత్యాల, ఫిబ్రవరి (నినాదం న్యూస్):**



జిల్లా కేంద్రమైన జగిత్యాల పట్టణంలోని టౌన్ హాల్ లో నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న ఆనంద్ భవన్ హెూటల్ ను ఆదివారం తెల్లవారు జామున మున్సిపల్ అధికారులు సీజ్ చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఉదయం 5 గంటలకు మున్సిపల్ అధికారులు టౌన్ హాల్ కు చేరుకొని అందులో పని చేస్తున్న సిబ్బందిని బయటకు పంపి సీజ్ చేసినట్లు సమాచారం. నిబంధనలు విరుద్ధంగా టెండర్ దక్కించుకున్న నాటి నుండే నిర్వాహకులు నిర్వహణ తీరుపై అనేక ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఈ క్రమంలోనే ఆనంద్ భవన్ హెూటల్ ను సీజ్ చేయడం జగిత్యాల పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. ఇదిలావుండగా అద్దెదారిలో "కళ భవన్" నిర్వహణను దక్కించుకుని అందులో నిర్వహిస్తున్న హెూటల్ ను సీజ్ చేయడంపై పట్టణానికి చెందిన కవులు, కళాకారులు, సాహితీ ప్రియులు, సామాజిక కార్యకర్తల్లో హర్షం వ్యక్తం అవుతోంది.

# దేశంలో రాబోయేది ఔరేక్ బార్ మోడీ సర్కార్

● బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర రాజకీయ వ్యవహారాల ఇన్చార్జి తరుణ్ చుగ్



**కరీంనగర్, ఫిబ్రవరి 4 (నినాదం న్యూస్ ):** కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం దేశాభివృద్ధి కోసం పదేళ్లుగా ఎంతో శ్రమించిందని,లక్ష్యంతో పని చేసిందని, వికసిత్ భారత్ సంకల్పంతో అడుగులు వేస్తుందని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి తెలంగాణ రాష్ట్ర రాజకీయ వ్యవహారాల ఇన్చార్జి తరుణ్ చుగ్ అన్నారు. ఆదివారం కరీంనగర్ లో పార్లమెంట్ ప్రవాస్ యోజన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ,ఆయన మాట్లాడుతూ గత పదేళ్ల మోడీ ప్రభుత్వ ఆలోచన విధానాలు, దేశ అభివృద్ధి కోసం తీసుకుంటున్న నిర్ణయాలు ఎంతో సత్ఫలితానిచ్చాయన్నారు. ప్రధానంగా దేశాన్ని బలమైన ఆర్థిక శక్తిగా మార్చడానికి తీవ్ర ప్రయత్నం చేస్తుందని, త్వరలోనే ప్రపంచంలోనే భారతదేశాన్ని మూడవ స్థానానికి తీసుకెళ్లేలా ప్రణాళికతో ముందుకు కొనసాగుతుందన్నారు. బిజెపి మోడీ ప్రభుత్వంపై దేశ ప్రజలంతా విశ్వాసంతో ఉన్నారని , అందుకే దేశంలో రాబోయేది ఔరేక్ బార్ మోడీ సర్కారన్నారు. దేశ రాజకీయాల్లో కాంగ్రెస్ పని అవుట్ అయిందని , దేశంలోని అనేక పార్టీలను కలుపుకొని ఏర్పాటైన ఇండియా కూటమి విచ్ఛిన్న స్థితిలో ఉందన్నారు. ముఖ్యంగా రాష్ట్రంలో కెసిఆర్ బిఆర్ఎస్ అవినీతి ప్రభుత్వం పోయి కాంగ్రెస్ అవినీతి ప్రభుత్వం రావడం బాధాకరమన్నారు. తెలంగాణ సంపదను నాడు బిఆర్ఎస్ దోచుకుంటే, నేడు కాంగ్రెస్ రేవంత్ రెడ్డి సర్కార్ దోచుకునే పనిలో ఉందన్నారు. ఏకంగా జాతీయ కాంగ్రెస్ కు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఫండింగ్ చేసే స్థితిలో ఉందని, రాహుల్ యాత్ర కోసం టీఎస్ రిజిస్ట్రేషన్ పేరిట కోట్ల విలువ చేసే లగ్జరీ బస్సును ఏర్పాటు చేశారని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీకి మన సంస్కృతి సాంప్రదాయాలు నచ్చవని, దేశ ప్రజల ఆలోచన లకు వ్యతిరేకంగా కాంగ్రెస్ నిర్ణయాలు ఉంటాయన్నారు. అందుకే పార్టీ ఎంపీ సురేష్ దేశ విభజన వ్యాఖ్యలు చేశారని, ఆయన వ్యాఖ్యలు దుర్మార్గమని మండిపడ్డారు. దేశంలో అధికారంలోకి రాని కాంగ్రెస్ , బిఆర్ఎస్ లకు ఓటు వేయడం దండుగని ఆయన అభిప్రాయపడ్డారు. జరగబోయే లోక్ సభ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను భారతీయ మెజార్టీతో గెలిపించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, కరీంనగర్ పార్లమెంటు ప్రభారి మీసాల చంద్రయ్య , పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు , కాంటెస్టెడ్ అసెంబ్లీ అభ్యర్థులు బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, చెన్నమనేని వికాస్ రావు, రాష్ట్ర నాయకురాలు గంగ్ర నళిని, జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మాడ వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పీపుల్స్ వెల్ఫేర్ అసోసియేషన్

## నూతన కార్యవర్గం ఏర్పాటు

**కరీంనగర్, ఫిబ్రవరి 4(నినాదం న్యూస్ ):** పీపుల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ను,కాలనీ అభివృద్ధి కొరకు 31వ డివిజన్ కార్పొరేటర్ లెక్కల స్వప్న వేణుగోపాల్ ఆధ్వర్యంలో నూతన అసోసియేషన్ గాయత్రి నగర్ రోడ్ నెంబర్ 4 లో ఎన్నుకోవడం జరిగింది, కాలనీ వాసుల సమక్షంలో నూతన కార్యవర్గం ఏర్పాటు చేయడం జరిగింది, సభ్యులందరి ఏకాభిప్రాయంతో అధ్యక్షునిగా హనుమాన్ల శ్రీనివాస్ ని ఎన్నుకోవడం జరిగింది గౌరవ అధ్యక్షులుగా లెక్కల స్వప్న వేణుగోపాల్ ఆధ్వర్యంలో కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ప్రధాన కార్యదర్శిగా దెంచనోజు బ్రహ్మచారి, కోశాధికారిగా సుల్తాన్ కనకయ్య, ఉపాధ్యక్షులుగా గోట్టిముక్కుల కృష్ణ ప్రసాద్, తంగళ్ళపల్లి ఐలయ్య, గుండి సంపత్, గౌరవ సలహాదారులు గొట్టిముక్కల అశోక్ ప్రసాద్, కార్లద అంజిరెడ్డి, రాపాక విజయేందర్ రెడ్డి, కోరు కంటి శ్రీనివాసరావు, ఎండీ జహంగీర్, కార్యదర్శిగా కందుకూరి రమేష్, మేక గంగాధర్, సిలగాని సంతోష్ కుమార్, ఆర్గనైజర్లు అంతగిరి శ్రీనివాస్, తంగళ్ళపల్లి దేవేందర్, బండారి కోటేశ్వర్, కాలువ మహేందర్, కార్యవర్గ సభ్యులుగా కోటగిరి సాగర్ సుంకరి రమేష్, యనమల హరికృష్ణ సిగ్ర నరసయ్య, ముక్కెర ఆంజనేయులు, ఆలేటి కనకయ్య ఆలేటి తిరుపతి, ఆకుల లింగయ్య, ఇతర సభ్యులందరి ఏక అభిప్రాయంతో ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికైన కార్యవర్గం అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.

# మహాత్మ జ్యోతిబా పూలే విగ్రహాన్ని అసెంబ్లీలో ఏర్పాటు చేయాలి

● ఎమ్మెల్సీ కవిత ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం

● గుంజపడుగు హరిప్రసాద్ యునైటెడ్ పూలే ఫ్రంట్



**కరీంనగర్, ఫిబ్రవరి 4(నినాదం న్యూస్ ):** ఈరోజు నగరంలో హొటల్ తారక లో ఏర్పాటు విలేకరుల సమావేశంలో యునైటెడ్ పూలే ఫ్రంట్ రాష్ట్ర నాయకులు గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ బీసీ కుల సంఘాల నాయకులతో, ప్రజా సంఘాల నాయకులతో, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో రౌండ్ టేబుల్ మావేశాన్ని యునైటెడ్ పూలే ఫ్రంట్ ఆధ్వర్యంలో ఈనెల ఆరో తారీకు మధ్యాహ్నం మూడు గంటలకు నగరంలోని ప్రతిమ కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేయడం జరిగిందని. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత హాజరు కానున్నారని కరీంనగర్ జిల్లాలో ఉన్నటువంటి బీసీ కుల సంఘ నాయకులు, కులసంఘాల అధ్యక్షులు మరియు వారి కార్యవర్గం బీసీ సర్పంచులు, బిసి ఎంపిటిసిలు, బీసీ జడ్పిటిసిలు, బిసి కౌన్సిలర్లు, బీసీ కార్పొరేటర్లు, బిసి నాయకులు వివిధ స్థాయిలో ఉన్నటువంటి ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్లమెంట్ సభ్యులు అందర్నీ ఈ సమావేశానికి ఆహ్వానిస్తున్నాం అని.ముఖ్యంగా బీసీ కుల సంఘాల నాయకులు దీనిలో పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో మహాత్మా జ్యోతిబాపూలే విగ్రహాన్ని ఏర్పాటు చేసే దిశగా కార్యచరణకు కావలసిన సూచనలు సలహాలు ఇవ్వాల్సిందిగా కోరుతున్నాం. ఈ సమావేశంలో జాడి శ్రీనివాస్, బలసంకుల అనంత రావు, రాజేశ్వరి గౌడ్, శ్రీరాముల రమేష్ మున్న, తూల భాస్కర్ రావు, జయంత్, గాలిపెల్లి రత్నాకర్ చారి, సత్తు సంతోష్, ఉయ్యాల విష్ణు వర్ధన్, తదితరాలు పాల్గొన్నారు.

## రెండవ విడత దళితబంధు రావడంలేదని

## ఇద్దరు ఆత్మహత్యాయత్నం...



**జమ్మికుంట ఫిబ్రవరి 4(నినాదం న్యూస్)**
జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డుకు చెందిన బోడికెల శ్రీనివాస్ అనే వ్యక్తి రెండవ విడత దళిత బంధు రాదనే బెంగతో మనస్తాపం చెంది ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు.తెలంగాణ ప్రభుత్వం కెసిఆర్ ప్రవేశ పెట్టిన దళితబందు మొదటి విడత రావడం జరిగింది. మొదటి విడత డీజే సౌండ్ సిస్టంకి 5లక్షలు మంజూరు అయ్యాయి. ఇంకొన్ని రూపాయలు అప్పుగా తెచ్చుకొని డీజే నడుపుకున్నాడు. కొన్ని రోజులుగా డీజే నడవడం లేదు. కుటుంబం గడిచే పరిస్థితి కనపడకపోవడం ఇదే క్రమంలో దళితబందు రెండవ విడత రాదని అందరూ అనడంతో అతనికి అప్పు ఇచ్చినవారు ఇబ్బంది పెట్టడంతో చేసేది ఏమిలేక మనస్థాపానికి గురై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు ఆస్పత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. దళితబందు వస్తేనే అప్పు తీరుతుంది. అప్పటి వరకు అప్పు ఇచ్చిన వాళ్ళు ఇంటికి వచ్చి పరువు తీస్తారేమో అనుకోని మనస్తపం చెంది పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. గమనించిన కుటుంబం సభ్యులు వెంటనే జమ్మికుంట పట్టణంలోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు.

# కీశే సత్తు నరసయ్య దశ దినకర్మకు హాజరైన కవ్వంపల్లి



**కరీంనగర్, ఫిబ్రవరి4 (నినాదం న్యూస్ )**
టిపిసిసి ప్రధాన కార్యదర్శి సత్తు మల్లేశం తండ్రి సత్తు నరసయ్య ఇటీవల పరమపదించగా నేడు వారి స్వగ్రామం కొలిమిగుంటలో నిర్వహించిన దశ దిన కర్మ కార్యక్రమానికి మానకొండూరు శాసనసభ్యులు కరీంనగర్ డిసిసి అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హాజరై చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం, పెద్దపల్లి శాసనసభ్యులు ప్రభుత్వ విప్ విజయ రమణారావు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెలమ బొజ్జ తో కలిసి సత్తు నర్సయ్య చిత్రపటానికి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్, చొప్పదండి రామడుగు మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి బొమ్మరవెని తిరుపతి, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఎస్.టీ సెల్ అధ్యక్షులు శ్రావణ్ నాయక్ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రామిడి రాజిరెడ్డి, కంకణాల అనిల్ కుమార్, స్థానిక కాంగ్రెస్ నేతలు ఉన్నారు.



## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**కేసముద్రం ఫిబ్రవరి 4 (నినాదం న్యూస్):** కేసముద్రం విలేజ్ జెడ్పీ హైస్కూల్లో ఆదివారం 2005-06 టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కొత్త జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ పాజిటివ్ దృక్పథంతో మెలగాలని, అది జీవితంలో ఉన్నత స్థానానికి తీసుకువెళుతుందని అన్నారు. అనంతరం హెచ్ఎంతోపాటు ఆ బ్యాచ్ బోధించిన ఉపాధ్యాయులు శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, వాణి, సూర్యప్రకాష్, బండి లక్ష్మణ్, బండారు మధు లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బైరబోయిన అశోక్, గుండు శ్రీకాంత్, అల్వాల కుమార్, దాసరి కుమార్, చక్రధర్, గణేష్, మైబెల్లి, పెసర ఖాసీం, ఆరెందుల నరేష్, ఆకుతోట వెంకటేశ్వర్లు, రాసాల అశోక్, నాగెల్లి శ్రీనివాస్, మాసాడి సంతోష్, వేముల సుధాకర్, దొనికల రాజు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సర్పంచు , ఉపసర్పంచులకు, ఎమ్మెల్యే వీడ్కోలు సన్మానం



**కేసముద్రం ఫిబ్రవరి 4. (నినాదం న్యూస్):** ఇటీవల పదవీ కాలం ముగిసిన కాంగ్రెస్ సర్పంచ్, ఉపసర్పంచ్ లను కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు భరత్ చంద్ రెడ్డి, మరియు ఎమ్మెల్యే మురళి నాయక్ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం, ఇనుగుర్తి మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర రావు, కురెల్లి సతీష్, రాష్ట్ర నాయకుడు దశ్రు నాయక్, సర్పంచులు ఉపసర్పంచ్లు, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి స్నేహితుల ఆర్థిక సహాయం..



**పరకాల ఫిబ్రవరి 4 (నినాదం న్యూస్) :** నడికుడ మండలం కౌకొండ గ్రామంలో ఇటీవల మేకల యుగేందర్ మృతి చెందగా వారి చిన్ననాటి స్నేహితులు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి వారికి 1 క్వింటా బియ్యాన్ని అందజేశారు. పరామర్శించిన వారిలో గురిజాల తిరుపతి, కుసుమ పట్టాభి, పేరువాళ శ్యామ్ రావు, చొల్ల వెంకటేష్,బుషగాని శంకర్ రావ్, మహబూబ్ పాషా, పవన్, మేకల చిరంజీవి, రమేష్, మేకల సుమన్, మేకల తిరుపతి, బాగాజీ రామారావు, చుక్క మహేందర్, జన్నారపు శంకర్, మోరే తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# మెప్మా(ఎం ఈ పి ఏ) మహబూబాబాద్ జిల్లా కమిటీ సమావేశం

- రిజర్వేషన్ సాధనే అంతిమ లక్ష్యం
- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్ ముఖ్య అతిథి..




**కేసముద్రం ఫిబ్రవరి 4 (నినాదం న్యూస్):** ఆదివారం నాడు మహబూబాద్ జిల్లా కమిటీ సమావేశం, కేసముద్రం మండల కేంద్రంలోని మెపా (ఎం ఈ పి ఏ) ముదిరాజ్ ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్) మండల కార్యాలయంలో నియోజకవర్గ అధ్యక్షులు సింగాని మహేష్ ముదిరాజ్ అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. ముందుగా మెపా జెండా ఆవిష్కరణను విశిష్ట అతిథి నీల దుర్గేష్ ముదిరాజ్ ఆవిష్కరించారు.అనంతరం రాష్ట్ర నాయకులు చిరుత వెంకటేశ్వర్లు చేతుల మీదుగా పెద్దమ్మతల్లికి పూలమాలవేసి వేసి అలంకరించారు.ఈ కార్యక్రమానికి మెపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ. రాష్ట్రంలో 60 లక్షల జనాభా ఉన్న ముదిరాజులకు రిజర్వేషన్ ఫలాలు అందక విద్యా ఉద్యోగ సాధికారతలో వెనుకబాటుకి గురి అవుతున్నారని ఈ వెనుకబడితనాన్ని పోగొట్టడానికి అధికారంలో ఉన్న ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో ముదిరాజులను బిసి-డి నుండి బీసీఏ కి చేస్తాను అని హామీ ఇవ్వడం జరిగింది .అది వెంటనే అమలు చేయాలని ఈ సమావేశంలో తీర్మానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన నీలం దుర్గేష్ ముదిరాజ్ మాట్లాడుతూ ముదిరాజులు విద్యా ఉద్యోగాలతో పాటు రాజకీయాలలో కూడా రాణించాలని అందుకు ముందు వరసలో ఉండి ప్రోత్సహించాలని దానికి నా వంతు సహకారం ఎల్లవేళలా ఉంటుందని హామీ ఇవ్వడం జరిగింది. అనంతరం రాష్ట్ర కమిటీ సభ్యులు మెపా రాష్ట్ర కమిటీ సభ్యులు, మాసపత్రిక ఎడిటర్ కె వెంకటరమణ మాట్లాడుతూ రాష్ట్రంలోని ముదిరాజులను వెంటనే ప్రభుత్వం లెక్కించి అందుకు అనుగుణమైన ఫలాలు అందించాలని అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి దుండి అశోక్ ముదిరాజ్ మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో మెపా ఆధ్వర్యంలో అన్ని మండల కమిటీలను బలోపేతం చేస్తానని అన్ని మండల గ్రామ కమిటీ అధ్యక్ష కార్యదర్శుల సహకారం ఎల్లవేళలా ఉండాలని అన్నారు. కార్యక్రమ అనంతరం జిల్లా మెపా క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు చిరుత వెంకటేశ్వర్లు, జెనిగల అనిల్, జిల్లా నాయకులు బుడిగబోయిన అశోక్, మంగి యాకయ్య, గుండ్రపల్లి శ్రీనివాస్, ఎరబోయిన మహేందర్, నెల్లికుదురు మండల అధ్యక్షులు తోట రమేష్, సోషల్ మీడియా కన్వీనర్ చెన్నబోయిన శ్రీనాథ్ ముదిరాజ్, కేసముద్రం మండల నాయకులు సింగని ప్రభాకర్, చొప్పరి ప్రశాంత్, కొండ సురేష్, సిరికొండ భాస్కర్, నారబోయిన రమేష్, గుంటుక నాగరాజ్, మేకల నవీన్, అరిగ విజేందర్, చాగంటి శ్రీనివాస్, హరికృష్ణ, దుండి హరీష్, పిట్టల మురళి, దొంతరబోయిన నరేష్, ప్రశాంత్, మంగి రాకేష్, మనోజ్, గుండెల అనిల్ ముదిరాజ్ లు పాల్గొన్నారు

# కేంద్ర బిజెపి కార్పొరేట్ - మతతత్వ విధానాలను ప్రతీకటిద్దాం

- సిఐటియు మండల కార్యదర్శి జల్లే ,జయరాజు



**కేసముద్రం ఫిబ్రవరి 4 (నినాదం న్యూస్):** కేసముద్రం విలేజ్ ఎన్టీఆర్ నగర్లో బానోత్ కైక ,మట్టి ఏసు అధ్యక్షతన సమావేశం నిర్వహించడం అయినది. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ,మోడీ, ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 10 సంవత్సరాలు పూర్తయింది. అయినా రైతంగ ,కార్మిక ,ప్రజల ,నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించలేదు భారతదేశ ప్రజాధనాన్ని ప్రభుత్వ ఆస్తులను బడా పెట్టుబడిదారీ కార్పొరేట్ సంస్థలకు దోచి పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెండవసారి అధికారంలోకి వస్తే సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఉన్న ఉద్యోగాలు పీకేసిన ఘనత బిజెపి కె దక్కుతుందని అన్నారు. గతంలో 8 గంటల పని దినాన్ని సవరించి , ఇప్పుడు బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా 12 గంటల పని దినాన్ని బిజెపి అమలు చేసి కార్మికుల ను ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు. అనేక త్యాగాలతో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడులను తెచ్చింది. కనీస వేతనాల చట్టానికి స్వస్తి పలికిందన్నారు.కాంట్రాక్టు లేబర్ విధానం అన్ని రంగాల్లో మరింత పెంచి శ్రమ దోపిడికి గురి చేస్తుందని అన్నారు. కనీస వేతనం నెలకు రూ,26 వేల రూపాయలు ఇవ్వాలని. కార్మికులకు వర్తించే ఈపీఎస్ పెన్షన్ నెలకు రూ,10,000 పెంచాలని అన్నారు. మొన్న కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో ప్రజలకు మేలు చేసే విధంగా లేదన్నారు. కాబట్టి కార్మికుల ప్రజలు రైతులు నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి 2024 ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త కార్మికుల సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చినారు. ఈ కార్యక్రమంలో చిని బుల్లి వీరమ్మ యాకమ్మ రంగమ్మ భద్రమ్మ విజయ ద్వాలి రామక్క ఎల్లమ్మ లక్ష్మి బుచ్చమ్మ మంజుల వాగ్య స్వామి సామేలు కవిత జ్యోతి సుభద్ర కమ్లి తదితరులు పాల్గొన్నారు.

# పరకాలలో ఘనంగా ఆర్కే జన్మదిన వేడుకలు..

**పరకాల, ఫిబ్రవరి 4 (నినాదం న్యూస్) :** పరకాల మున్సిపల్ కార్యాలయంలో, పట్టణంలోని పలు వార్డులలో బిఆర్ఎస్ జిల్లా సీనియర్ నాయకులు పరకాల పట్టణ అభివృద్ధి ప్రదాత పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ భర్త సోదా రామకృష్ణ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినవి. పలు వార్డులలో జన్మదిన వేడుకలలో సోదా రామకృష్ణ పాల్గొని కేకులు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసుకుని వేడుకలు జరుపుకోవడం జరిగింది.. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ విజయపాల్ రెడ్డి మున్సిపల్ కౌన్సిలర్స్ . బిఆర్ఎస్ నాయకులు మరియు ప్రజలు మరియు యూత్ నాయకులు సోషల్ మీడియా వారియర్స్ ఆర్కే అభిమాన సంఘం తదితరులు పాల్గొన్నారు..



# జంగాల కాలనీలా అభివృద్ధికి ప్రత్యేక చర్యలు





- ఎమ్మెల్యే మేఘా రెడ్డి

**వనపర్తి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 04(నినాదం న్యూస్):** వనపర్తి పట్టణంలోని 8వ వార్డు 9వ వార్డులో గల బుడగజంగాలు, బుడుబుక్కలు, మొండి వాళ్ళు,నివసించే కాలనీల అభివృద్ధి కోసం తాను ప్రత్యేక దృష్టి సారించి అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి చేస్తానని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆయన వారి ఆవాసప్రాంతంలో పర్యటించారు. అక్కడ కనీస మౌలిక వసతులు కూడా లేని వారి జీవన విధానాన్ని చూసిన ఎమ్మెల్యే చెల్లించి పోయారుగత పదేళ్ల పాలనలో ఇంతటి దుర్భర పరిస్థితుల్లో జీవిస్తున్న వీరి జీవన స్థితిగతులను పట్టించుకోకుండా గాలికి వదిలేయడం వారి నిర్లక్ష్య పాలనకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. కాలనీవాసులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడంతో పాటు కాలనీలలో అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేసేందుకు తక్షణ చర్యలు చేపడతామని ఆయన వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వనపర్తి మాజీ జెడ్పిటిసి సభ్యులు గొల్ల వెంకటయ్య, పట్టణ అధ్యక్షులు చీర్లచందర్, కౌన్సిలర్లు విభూది నారాయణ, చీర్ల సత్యం సాగర్, నాయకులు చీర్ల జనార్ధన్, శివకుమార్, రాములు, అంజి, సత్యం, వాల్యానాయక్, కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజుల సమస్యలు పరిష్కరించండి

- గత ప్రభుత్వ హాయంలో ముదిరాజులను నిర్లక్ష్యం చేసింది
- ముదిరాజులకు సబ్సిడీ రుణాలు అందించాలి
- ముదిరాజ్ మహాసభ బ్యూరో సభ్యులు నారాయణ



**మునిపల్లి ఫిబ్రవరి 4 (నినాదం న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం ముదిరాజుల సమస్యల పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ పోలీస్ బ్యూరో సభ్యులు బానిస నారాయణ కోరారు. ఆదివారం మునిపల్లి మండలంలోని పెద్ద చల్మెడ గ్రామంలో బానిస నారాయణ ఆధ్వర్యంలో ముదిరాజ్ మహాసభ నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బానిస నారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వ హాయంలో ముదిరాజుల నిర్లక్ష్యం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. చేప పిల్లల పేరుతో వానకాలం విడవాల్సిన చేప పిల్లలను కాలం వెళ్ళిన తర్వాత చెరువులలో చేప పిల్లలను వదులుతున్నారని దానితో చేప పిల్లలు ఎదుగక మత్స్యకారులు నష్టపోతున్నారన్నారు. గత ప్రభుత్వ హయాంలో మత్స్యకారులకు ఎలాంటి సబ్సిడీ వాహనాలు అందలేదన్నారు. ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారులను గుర్తించి వారికి వాహనాలు మంజూరు చేసి మత్స్యకారులకు సబ్సిడీపై లోన్లు మంజూరు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వట్పల్లి ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు బాగన్న, సదాశివపేట్ రఘు సూదనయ్య, ఓంశాంతి మల్లన్న,లక్ష్మణ్, తులసి రామ్ పాల్గొన్నారు.

# కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు బడుగుల సమస్యలు ఒక్కటే

- రైల్వేలో రిటైర్ అధికారి త్యాగరాజు



**అల్వాల్, ఫిబ్రవరి 4 (నినాదం న్యూస్):** సమాజంలో అట్టడుగు వర్గాలను చైతన్య చేయడం కోసం ఎందరో మహానుభావులు కృషి చేశారని దక్షిణ మధ్య రైల్వేలో కార్మిక నాయకుడు ప్రముఖ అంబేద్కర్ వారి జి త్యాగరాజు తెలిపారు. ఆదివారం లోతుకుంట అంబేద్కర్ విగ్రహం వద్ద 47వ జ్ఞానమాల కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు . స్వాతంత్రం కన్నా ముందు స్వాతంత్రం తరువాత దేశంలో అట్టడుగు వర్గాలు అనగారిన వర్గాల ను చైతన్యం చేయటానికి ఎందరో కృషి చేశారని చెప్పారు. ప్రధానంగా హైదరాబాదులో బొల్లారం నుండి కోటి వరకు పూర్తిస్థాయిలో కంటోన్మెంట్ పరిధిలోనే ఉండేదని బ్రిటిష్ పాలకులు పేద వర్గాల చదువుల కోసం పాఠశాలలో నెలకొల్పారని ఆయన చెప్పారు. నాడు నైజాం స్టేట్ ఉమ్మడి తెలంగాణలో దళిత వర్గాలు కీలక భూమిక పోషించాలని దాదాపుగా అందరు విద్యావంతులై బస్తీల వారిగా సమావేశాలు పాఠశాలలు ఏర్పాటు చేసి స్త్రీలకు సైతం ప్రత్యేక పాఠశాలలు ఏర్పాటు చేసిన ఘనత భాగ్యరెడ్డి వర్మకు దక్కుతుందని వివరించారు. ప్రతి ఒక వ్యక్తి విద్య ద్వారానే చైతన్యవంతులైనారని నైజాం స్టేట్ హైదరాబాదులో భాగ్యరెడ్డి వర్మ , బి ఎస్ వెంకట్రావు. రూపుమాపడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చా రు. కార్యక్రమంలో లోతుకుంట జ్ఞానమాల నిర్మాణ కమిటీ సభ్యులు అనంత రాజ్ , కేడి రమేష్ , ఆస శ్రీరాములు, రామ్ చందర్, ఆస శ్రవణ్ కుమార్, బండారు రాజు, జాకప్ , పురం కన్నయ్య, డ్రైవర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నరేష్ కుమార్, పిబి ఓంకార్ , ఇతర నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నేషనల్ దళిత్ యూత్ సమ్మిట్ కి ఎంపికైన డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్



**కాటారం ఫిబ్రవరి 4 నినాదం న్యూస్:** డెమోక్రటిక్ యూత్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా %జజుజ% ఆధ్వర్యంలో 18న పంజాబ్ రాష్ట్రంలోని చండీగర్ లో జరుగుతున్న నేషనల్ దళిత్ యూత్ సమ్మిట్ కి సామాజిక వర్గాలలో యువకుల సమస్యలపై సామాజిక ఆర్థిక రాజకీయ సమస్యలపై సైద్యంతిక అవగాహనతో యువకుల సమస్యలపై ఉద్యమాలు చేస్తూనే మహనీయుల స్ఫూర్తిని కొనసాగించేందుకు పనిచేస్తున్న సామాజిక ఉద్యమ యువకులను తెలంగాణ రాష్ట్రం నుంచి పదిమంది ఎంపికవగ భూపాలపల్లి నుంచి డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్ ఎంపికయ్యారు . ఈ సందర్భంగా ఆయన ఎంపికకు కృషి చేసిన వారందరికీ ఇట్లు అభినందనలు తెలియజేస్తూ మరింత రెట్టింపు ఉత్సాహంతో యువజన ఉద్యమాలలో పనిచేస్తామని ఆయన ఆనందం వ్యక్తం చేశారు.

## అదుపు తప్పి కెనాల్‌లోకి దూసుకెళ్లిన కారు...



**పరకాల, ఫిబ్రవరి 4 (నినాదం న్యూస్):** నడికూడ మండలం నర్సక్క పల్లి గ్రామానికి చెందిన ఉమ్మడి పరకాల మాజీ జడ్పీటిసి పాడి కల్పన ప్రతాపరెడ్డి ఆదివారం వారి మనువడు, మనమరాలు తో కలిసి స్వగ్రామం నుండి హనుమకొండ వైపు వెళుతున్న క్రమంలో అంబాల గ్రామ శివారులోని ఎస్ఆర్ఎస్ కాల్వలోకి కారు అదుపుతప్పి దూసుకెల్లడం జరిగింది. రోడ్డుపై వెళ్తున్న ప్రయాణికులు గమనించి కారులో నుండి నలుగురిని సురక్షితంగా బయటకు తీసి 108 వాహనంలో హాస్పిటల్ కి తరలించారు. వారికి ఎలాంటి ప్రమాదం లేకుండా చిన్నచిన్న గాయాలతో బయటపడ్డారు. విషయం తెలిసిన వెంటనే మాజీ రైతు రుణ విమోచన చైర్మన్ నాగూర్ల వెంకన్న సంఘటనా స్థలాన్ని చేరుకొని వారి కుమారుడిని జరిగిన విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారి నివాసానికి వెళ్లి జరిగిన విషయాన్ని అడిగి తెలుసుకుని పరామర్శించి మనో ధైర్యాన్ని కల్పించారు.

## సిపిఐ ఆధ్వర్యంలో గంధం ఊరేగింపు

**సంగారెడ్డి ప్రతినిధి, ఫిబ్రవరి 4 (నినాదం న్యూస్):** సదాశివపేట పట్టణంలో సిపిఐ ఆధ్వర్యంలో మద్దూర్ నగర్ కాలనీలోని ఆధ్యా సుల్తాన్ భాష సాహెబ్ దర్గా 5వ ఉర్సు ఉత్సవాల్లో గంధం ఊరేగింపు నిర్వహించారు. సిపిఐ పార్టీ తరపున గంధం ఊరేగింపు కార్యక్రమం నిర్వహణానికి సిపిఐ పట్టణ కార్యదర్శి వినోద రూ.25 కిలోల బియ్యాన్ని వేయి రూపాయలు నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ముస్తఫా, యాకూబ్, సాదిక్ అలీ తదితరులు పాల్గొన్నారు.

